
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం । 7 । సెప్టెంబర్ । 2024



సోమశిలలో 42.598 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శుక్రవారానికి 42.598 టీఎంసీలు ఉన్నాయి. పైతట్టు నుంచి 14,500 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్ డెల్టాకు 550, ఉత్తరకాలువకు 5, దక్షిణ కాలువకు 2 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.74,070
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,713
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,914
సవర (8 గ్రాములు)	రూ.55,312

గరిష్టం/కనిష్టం
32.0 /26.5

వాతావరణం

జిల్లాలో శనివారం ఆకాశం మేఘావృతంగా ఉండి అక్కడక్కడ చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం గాలిలో తేమ 68 శాతం ఉంది.

న్యూస్‌రీల్

వినాయక చవితి శుభాకాంక్షలు



కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (దర్గా మిట్ట): జిల్లా ప్రజలు వినాయక చవితి పండగను ఎటువంటి విఘ్నాలు లేకుండా జరుపుకోవాలని కలెక్టర్ ఓ ఆనంద్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షలతో సర్వ కార్యాల్లో విఘ్నాలన్ని తొలగి, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్?

ముత్తుకూరు: అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు ముత్తుకూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన చక్రం వెంకటేశ్వర్లుపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రస్తుతం ఆయన ముదివర్తి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ముత్తుకూరు పంచాయతీ నిధులు గోల్‌మాల్ జరిగినట్టు స్థానిక షఫీఉల్లా, యల్లయ్య ఇటీవల పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌కు నివేదిక అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ అయినట్లు తెలిసింది.

27 మంది ఆక్వా రైతులకు నోటీసులు



పొల్లాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక కమిటీ

నెల్లూరు (సెంట్రల్): జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలానికి చెందిన 27 మంది ఆక్వా రైతులకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. డమ్మాయిపాళెం, పోతునాయుడుదిబ్బ, పోలంరాజుగుంట, నారికేళపల్లి, పంటపాళెం, ఈపూరు, వెంకన్నపాళెం, మిట్టపాళెం గ్రామాల్లోని కొందరు ఆక్వా రైతులు ఉప్పు నీటిలో చేపలు, రొయ్యలు పెంపకం చేస్తూ కలుషిత నీటిని పంట కాలువల్లోకి వదులుతున్నారని, దీంతో ఆ నీరు వరి పొలాల్లోకి చేరి తీవ్ర నష్టం జరుగుతున్నట్లు ఆయా గ్రామాల రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పలువురు రైతులు కూడా హైకోర్టును ఆశ్రయించారన్నారు. దీంతో నెల్లూరు ఆర్డీఓ, జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, ఇరిగేషన్ ఎస్ఈ, డీడీ గ్రౌండ్ వాటర్ అధికారులతో కలిపి ప్రత్యేక కమిటీని నియమించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఉప్పు నీటిని పంట కాలువల్లోకి వదులుతున్న 27 మంది ఆక్వా రైతులకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. నోటీసు గడువు లోపల పరిష్కారం చేసుకోవాలని, లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం ఆ నోటీసులో చేశారు.

కేవీకేలో సర్టిఫికెట్ కోర్సులు

నెల్లూరు (సెంట్రల్): నగరంలోని బీవీనగర్‌లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో సేంద్రియ వ్యవసాయంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ లలితా శివజ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక నెల పాటు ఈ కోర్సు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 20 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సు ఫీజు రూ.1,500 ఉంటుందన్నారు. ఔత్సాహికులు 80087 88776, 83096 26619 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఖాకీ వనంలో అవినీతి మొక్కలు

- రూ.లక్షలు వెచ్చించి పోస్టింగ్ తెచ్చుకున్న పోలీసులు
- బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచే వసూళ్ల దందా
- నెల్లూరు హైవేపై వెళ్లే గ్రానైట్ లారీలే టార్గెట్
- నాలుగు రోజుల క్రితం అర్ధరాత్రి వేళ ఏడు వాహనాల నిలిపివేత
- రూ.లక్షల్లో తీసుకుని వదిలేసిన వైనం
- ఇక నుంచి నెలవారీ మామూళ్లు ఇచ్చేలా ఒప్పందం
- వసూళ్ల పర్వంపై మంత్రి నారాయణకు ఫిర్యాదు
- కందుకూరులో ఇసుక ట్రాక్టర్ల వద్ద ఇదే తంతు
- జిల్లాలో చర్చనీయాంశమైన ఖాకీల వైఖరి



ఇటీవల గ్రానైట్ లారీలను పట్టుకుని పార్కింగ్ చేయించిన వెంకటేశ్వరపురంలోని పశువుల సంత



కూటమి నేతలు రూ.లక్షల్లో ముడుపులు తీసుకుని పోస్టింగ్‌లు ఇచ్చారు. మరి ఆ డబ్బు సంపాదించుకునేందుకు పోలీసులు అడ్డదారులు తొక్కుతున్నారు. మరోవైపు టీడీపీలో కార్యకర్తల నుంచి నేతల వరకు మట్టి, ఇసుక, గ్రావెల్‌ను నేరుగా అక్రమ రవాణా చేస్తూ పోలీసులనే బెదిరిస్తున్నారు. గతంలో అడపాదడపా ఇలాంటి అక్రమ వాహనాలను పట్టుకుని పది రూపాయలు సంపాదించుకునే పోలీసులకు ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. దీంతో పోలీసులు అక్రమ సంపాదనకు కాదేదీ కనర్హం అన్నట్లుగా కొత్త పంథాను ఎంచుకున్నారు. జాతీయ రహదారిపై ఎక్కడి నుంచో ఎక్కడికో వెళ్తున్న వాహనాలను నిలబెట్టి దోచుకునేందుకు సిద్ధపడుతున్నారు. తాజాగా జాతీయ రహదారిపై వెళ్లే గ్రానైట్ లారీలను నిలబెట్టి రూ.లక్షల్లో వసూలు చేశారు. ఇక నుంచి ప్రతి నెలా కూడా అదే మాదిరిగా మామూళ్లు ఇవ్వాలంటూ ఆజ్ఞలు కూడా జారీ చేశారు. ఈ వ్యవహారం ఇప్పుడు పోలీస్‌శాఖలో హాట్‌టాపిక్ చర్చ నడుస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నెల్లూరు ఖాకీలు దారి దోపిడీదారులుగా మారారు. తోపుడు బండ్ల నుంచి ఆటోస్టాండ్ల వరకు నెలవారీ మామూళ్లు దండుకునే పోలీసులు చివరకు జాతీయ రహదారిని టార్గెట్ చేసి లారీలను దోచుకుంటున్నారు. అర్ధరాత్రి వేళ హైవేపై కాపు కాసి బిల్లులు లేని సరుకులు రవాణా చేసే లారీలతో పాటు ఎక్కడి నుంచో ఎక్కడికో వెళ్లే గ్రానైట్ లారీలను నిలబెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక నుంచి నెలనెలా కూడా స్టేషన్‌కు మామూళ్లు ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. పోలీసులకు ఎలాంటి అధికారం లేకపోయినప్పటికీ అక్రమ దందాకు తెరతీశారు. ఆ పోలీస్‌స్టేషన్ పరిధిలో హైవే ఉందని.. అటుగా వెళ్లే వాహన యజమానులు మామూళ్లు ఇవ్వాలంటూ కొత్త తరహా దోపిడీకి పాల్పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం నగరంలోని ఓ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్వయంగా రంగంలోకి దిగి హైవేపై వెళ్లే గ్రానైట్ లారీలను ఆరు గంటల పాటు నిలిపి వేసి రూ.లక్షల్లో వసూలు చేసుకుని వదిలేసిన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై మంత్రి నారాయణ ఇలాకాలో చోటు చేసుకోవడంతో జిల్లా పోలీస్‌శాఖలో హాట్‌టాపిక్‌గా మారింది.

గ్రానైట్‌కు ఆ స్టేషన్‌కు ఏం సంబంధం

గ్రానైట్ లారీలను నిలిపి రూ.లక్షల్లో వసూలు చేయడమే కాకుండా.. నెలనెలా కూడా మామూళ్లు ఇవ్వాలంటూ సదరు పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేయడంపై గ్రానైట్ వ్యాపారులు, లారీ యజమానులే కాకుండా జిల్లా ప్రజలు విస్తుపోతున్నారు. ఆ స్టేషన్ పరిధిలో గ్రానైట్ తవ్వకాలు లేవు.. ఆ స్టేషన్ పరిధిలో గ్రానైట్ లోడింగ్, అన్‌లోడింగ్ చేయడం లేదు. ఎక్కడో ప్రకాశం జిల్లాతో పాటు తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చే గ్రానైట్ లారీలు జాతీయ రహదారిపై వెళ్తున్నాయి. ఆ జాతీయ రహదారిలో రెండు కి.మీ. ఆ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అంత మాత్రమే ఆ స్టేషన్‌కు మామూళ్లు ఇవ్వాలని గ్రానైట్ లారీలను నిలబెట్టే సాహసం చేశారంటే దీని వెనుక పోలీస్ పెద్దల హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దారిదోపిడీ దొంగలంటే దారుణంగా తయారయ్యారంటూ అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

మంత్రి నారాయణకు ఫిర్యాదు

నెల్లూరు నగర పరిధిలో ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గ్రానైట్ లారీల వద్ద వసూళ్ల దందా విషయంపై స్థానిక మంత్రి నారాయణకు గ్రానైట్ యజమానులు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. అర్ధరాత్రి వేళ లారీలను నిలిపి డ్రైవర్లపై దౌర్జన్యం చేయడమే కాకుండా రూ.లక్షల్లో వసూలు చేసుకుని వదిలేశాడని మంత్రి దృష్టికి తెచ్చినట్లుగా తెలుస్తోంది. సీఐ వసూళ్ల వ్యవహారం ప్రస్తుతం జిల్లాలో హాట్‌టాఫిక్ మారింది. అవినీతి రహితంగా పాలన చేస్తానంటూ చెప్పుకునే మంత్రి నారాయణ ఇలాకాలోనే పోలీసులు బరి తెగించి రోడ్డెక్కి లారీలను చెరపట్టడంపై ఆయనకు అవమానంగా మారింది. దీంతో ఈ వ్యవహారంపై ఎస్పీకి దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించినా.. ఇంత వరకు ఎటువంటి ప్రాథమిక విచారణ కూడా చేపట్టలేదని తెలుస్తోంది.

రెడ్‌బుక్ క్లియరెన్స్‌తో పోస్టింగ్‌లు..

కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఉద్యోగ నిర్వహణలో నిజాయితీ, నిక్కచ్చి, నిబద్ధత వంటివి కొలమానంగా భావించకుండా రెడ్‌బుక్ క్లియరెన్స్ పేరుతో రూ.లక్షల్లో ముడుపులు తీసుకుని పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చింది. డబ్బులిచ్చి పోస్టింగ్‌లు తెచ్చుకున్న కొందరు పోలీసులు డ్యూటీలోకి వచ్చిరాగానే వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతలు విచ్చలవిడిగా అక్రమార్జన కోసం చేస్తున్న సహజ వనరులు దోపిడీకి అండగా నిలుస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ల నుంచి మట్టి, గ్రావెల్ మాఫియాకు పూర్తి సహకారం అందిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రత్యర్థి పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

ఒక్కో లారీకి రూ.10 లక్షల డిమాండ్!

ఆ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నేషనల్ హైవేపై అర్ధరాత్రి వేళ కాపు కాసి బిల్లులు లేకుండా గ్రానైట్ తరలించే లారీలను ఆపేశారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు హైవేపైనే తిష్టవేసి ఏడు లారీలను నిలిపి, వాటిని వెంకటేశ్వరపురంలోని పశువులు సంత జరిగే ప్రదేశంలోకి పార్కింగ్ చేయించారు. గ్రానైట్ యజమానులతో బేరసారాలకు దిగాడని తెలిసింది. ఒక్కో లారీకి రూ.10 లక్షల వరకు డిమాండ్ చేయడంతో లారీ యజమానులు ఆ గ్రానైట్ అమ్ముకున్నా.. అంత రాదని చెప్పి చివరకు ఏడు లారీలకు రూ.లక్షల్లో చెల్లించి తెల్లవారు జామున విడిపించుకు వెళ్లినట్లు తెలిసింది. ఇదే సమయంలో నెలవారీ మామూళ్లు మాట్లాడుకుని వెళ్లినట్లు సమాచారం.


పోలీసుల దోపిడీ, అక్రమాలకు అడ్డూ అదుపు లేదు

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు కూటమి ప్రభుత్వ పాలనలో రెచ్చిపోతున్నారు. అవినీతి తారస్థాయికి చేరింది. అక్రమాలకు అడ్డే లేకుండా పోతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగం దాటి పోస్టింగులు దక్కించుకున్న ఈ పోలీస్ అధికారులు ఏకంగా ప్రతిపక్ష నేతలు, మద్దతుదారులపై అక్రమ కేసులు బనాయించి స్వామి భక్తి చాటుకుంటున్నారు.

- కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు రూరల్, గుడ్లూరు, లింగసముద్రం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. అక్కడ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించే వారి నుంచి ప్రతి నెలా ట్రాక్టర్ రూ.10 వేల చొప్పున మామూళ్లు ఇవ్వాలని డిమాండ్ పెట్టినట్లు ఆరోపణలున్నాయి..
- కందుకూరులోని ఓ లేఅవుట్‌లో మద్యం తాగుతున్న యువకులను బెదిరించి రూ.5 వేలు ఫోన్‌పే వేయించుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.
- కందుకూరులోని ఉప్పచెరువు ప్రాంతానికి చెందిన ఓ బైక్ మెకానిక్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకడంతో చితక బాదారు. ఆతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.
- కావలిలో సోషల్ మీడియా జర్నలిస్టుగా పనిచేస్తున్న దళిత యువతి వాట్సాప్‌లో వచ్చిన సమాచారం మరికొన్ని గ్రూపుల్లో వైరల్ చేసిందనే కారణంతో అక్రమ కేసు బనాయించారు.
- సంగం పోలీస్‌స్టేషన్‌లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో ఖాళీ ట్రాక్టర్‌ను పట్టుకొచ్చి వారం రోజుల పాటు స్టేషన్‌లో ఉంచారు. ట్రాక్టర్ యజమాని సెల్‌ఫోన్ కూడా స్థానిక పోలీసులు లాగేసుకున్నారు. ట్రాక్టర్ వదలాలంటే రూ.వేలల్లో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

హైకోర్టు తీర్పు.. సోమిరెడ్డికి చెంపపెట్టు

- ఫలించిన జ్యోతి న్యాయ పోరాటం
- జెడ్పీ హైస్కూల్లో వంట సహాయకురాలిగా కొనసాగించాలని తీర్పు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి లేఖతో విధుల నుంచి తొలగించిన అధికారులు
- అధికారుల తీరును తప్పు పట్టిన న్యాయస్థానం



IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI [3331]
(Special Original Jurisdiction)

WEDNESDAY, THE FOURTH DAY OF SEPTEMBER TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT

THE HONOURABLE SRI JUSTICE SUBBA REDDY SATTI

WRIT PETITION NO: 19297/2024

Thus, terminating the petitioner from the post of Cook-cum-Helper, prima facie, suffers from violation of principles of natural justice and also acting upon the letter of local Member of Legislative Assembly and hence the proceedings dated 22.08.2024 (Ex.P12), is liable to be suspended. Accordingly suspended. The respondents shall continue the petitioner as Cook cum helper.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కనుపూరు గ్రామానికి చెందిన జ్యోతి న్యాయ పోరాటం ఫలించింది. జ్యోతినే కనుపూరు ఉన్నత పాఠశాలలో వంట, సహాయకురాలిగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశిస్తూ ఇచ్చిన తీర్పు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి చెంప పెట్టుగా మారింది. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం చిరు ఉద్యోగుల పొట్టకొట్టే చర్యలకు సిద్ధపడింది. అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే ఏళ్ల తరబడి వివిధ వ్యవస్థల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగులను ఎడాపెడా తీసిపడేసి.. ఆయా స్థానాల్లో తమకు కావాల్సిన వారిని నియమించే విధంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఓఏలు, పాఠశాలల్లో వంట, సహాయకురాళ్లుగా పనిచేసే వారిని నిబంధనలకు విరుద్ధంగా తొలగించి, ఆయా పోస్టుల్లో కొత్త వారిని నియమించి ముడుపులు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోస్టును బట్టి లక్షలాది రూపాయలు డిమాండ్ చేసి మరీ వసూళ్లకు పాల్పడినట్లు ఇటీవల బీజేపీ నేత బహిరంగంగా ఆరోపించిన విషయం విదితమే. ఈ క్రమంలో కనుపూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వంట సహాయకురాలిగా పని చేస్తున్న జ్యోతిని విధుల నుంచి స్వచ్ఛందంగా మానుకోవాలని టీడీపీ నాయకులు ఒత్తిడి తీసుకువచ్చారు. టీడీపీ నాయకుల ఒత్తిళ్లను జ్యోతి లెక్క చేయకపోవడంతో ఆ పోస్టు నుంచి జ్యోతిని తొలగించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక లేఖ ఇచ్చారు. దాని ఆధారంగా అధికారులు ఆమెను విధుల నుంచి తొలగించారు. తనకు జరిగిన అన్యాయంపై జ్యోతి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి లేఖతో వంట సహాయకురాలిగా తొలగించడం అన్యాయమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జ్యోతి వాదనలు విన్న న్యాయస్థానం ఎమ్మెల్యే లేఖతో జ్యోతిని తొలగించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, జ్యోతిని తిరిగి యథావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఈ పరిణామం సోమిరెడ్డికి చెంపపెట్టులాండటని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. న్యాయస్థానం ఆదేశాలతోనైనా సోమిరెడ్డి కనువిప్పుతో వ్యవహరించాలని సర్వేపల్లి నియోజవర్గ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నడిరోడ్డుపై జనసేన నేత బర్త్‌డే వేడుకలు

- అడ్డుకున్న పోలీసులకే వార్నింగ్
- వేడుకలయ్యే వరకు ప్రేక్షక పాత్రకే పరిమితం

నెల్లూరు(క్రైమ్): కూటమి నేతల ఆగడాలు శ్రుతిమించుతున్నాయి. నిలువరించేందుకు యత్నిస్తున్న పోలీసులపై దౌర్జన్యాలు, దాడులకు వెనుకాడడం లేదు. తాజాగా బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని జగదీష్‌నగర్ నాల్గో వీధిలో గురువారం రాత్రి కొందరు జనసేన యువకులు నడిరోడ్డుపైన బైక్‌లు అడ్డుపెట్టి బర్త్‌డే వేడుకల పేరిట రచ్చరచ్చ చేశారు. ఆ రచ్చను భరించలేని స్థానికులు డయల్ 112కు ఫిర్యాదు చేశారు. బాలాజీనగర్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని జన సైనికులను అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయి పోలీసులకే వార్నింగ్ ఇచ్చారు. వేడుకలు అయ్యేంత వరకు ఉండాలని, కాదంటే మీకు చేతనైంది చేసుకోమంటూ పోలీసులనే బెదిరించారు. దీంతో వారి బర్త్‌డే వేడుకలు పూర్తయ్యే వరకు పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించి వెనుదిరిగినట్లు సమాచారం. కఠినంగా వ్యవహరించాల్సిన పోలీసు అధికారులం ఇలాంటి రౌడీమూకలకు బయపడితే సామాన్యుల దృష్టిలో చులకనైపోతామని కొందరు పోలీసు అధికారుల మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది.

613 పొగాకు బేళ్ల విక్రయం



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 613 పొగాకు బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి జీ రాజశేఖర్ తెలిపారు. వేలానికి 722 బేళ్లు వచ్చాయని, మిగిలిన బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. వేలంలో 72578.2 కిలోల పొగాకును విక్రయించగా రూ.182,02,889.50 వ్యాపారం జరిగింది. కిలో గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.180 లభించింది. సగటున రూ.250.80 ధర లభించింది. వేలంలో 13 కంపెనీల వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.



దర్గా అభివృద్ధికి కృషి



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కలెక్టర్ ఆనంద్

- కలెక్టర్ ఆనంద్

అనుమసముద్రంపేట: ఎంతో ప్రసిద్ధి చెందిన దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ ఆనంద్ చెప్పారు. శుక్రవారం ఏఎస్‌పేట దర్గాను కలెక్టర్ సందర్శించి, ప్రార్థనలు చేశారు. దర్గాకు సంబంధించిన విశేషాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను వక్ఫ్ బోర్డు ఈఓ హుస్సేన్‌కు కలెక్టర్‌కు వివరించారు. దర్గా పరిసరాల్లో చెత్తను రోడ్డుపైనే వేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, దర్గా సమీపంలోని ఇళ్లు, లాడ్జిలు, హోటళ్ల నిర్వాహకులు సెప్టిక్ ట్యాంకులు కట్టకోకుండా కాలువల్లో వ్యర్థాలను వదలడంతో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై సెప్టిక్ ట్యాంకులు లేని వారిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చిన కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ దర్గాను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు టూరిజం అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పీడీ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఎస్‌ఈఓ అశోక్ కుమార్, వక్ఫ్‌బోర్డు ఈఓ హుస్సేన్, తహసీల్దారు శ్రీరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి యస్థానిబాషా తదితరులు ఉన్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన

మండలంలోని కావలియడవల్లి, జమ్మవరం, ఏఎస్ పేట, తెల్లపాడు గ్రామాల్లో కలెక్టర్ ఓ ఆనంద్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. జమ్మవరంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి కూలిలతో ఆయన మాట్లాడారు. అనంతరం తెల్లపాడులో ఉన్న హౌసింగ్ లేఅవుట్ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణశాఖ సిబ్బందితో మాట్లాడుతూ ఆగిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ మార్చి 2025లోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ముందుకు రావాలన్నారు. హౌసింగ్ లేఅవుట్‌లో విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పించామని, లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా పొదుపు రుణాలు మంజూరు చేయించాలని అధికారులకు సూచించారు.

సచివాలయ సిబ్బంది దాతృత్వం

వరద బాధితుల సహాయార్థం అనుమసముద్రం పేట సచివాలయ సిబ్బంది తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం అనుమసముద్రంపేట పర్యటనకు వచ్చిన కలెక్టర్ ఆనంద్‌కు రూ.10వేల చెక్కును సచివాలయ ఉద్యోగులు అందజేశారు.



క్లుప్తంగా

ఆర్టీఓలుగా ఇద్దరికి ఉద్యోగోన్నతి


కిశోర్


మురళీమోహన్

నెల్లూరు (టౌన్): జిల్లా రవాణా కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు ఆర్టీఓలుగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ఉత్తర్వులను రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే శుక్రవారం జారీ చేశారు. నెల్లూరులోని కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్న కిశోర్‌కు గూడూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారిగా.. ఎమ్వీఐగా పనిచేస్తున్న మురళీమోహన్‌ను తిరుపతి ప్రాంతీయ రవాణాధికారిగా పోస్టింగ్ కల్పించారు. వీరు వెంటనే ఆయా ప్రాంతాల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

9న అథ్లెట్ల ఎంపికలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): వివిధ విభాగాలకు సంబంధించిన అథ్లెట్లను సోమవారం ఉదయం ఎంపిక చేయనున్నామని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అండర్ - 14, 16, 18, 20, 23 కేటగిరీల్లో బాలబాలికలకు వివిధ విభాగాల్లో పోటీలను నిర్వహించి ఎంపిక చేయనున్నామని చెప్పారు. గుంటూరులోని నాగార్జున వర్సిటీలో ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న పోటీల్లో జిల్లా తరపున వీరు ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వయస్సు ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో హాజరుకావాలని, వివరాలకు 94418 75190, 89194 77693 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.


తరలుతున్న గణనాథుడు


విక్రయానికి సిద్ధంగా పూజా సామగ్రి





సందడే.. సందడి

- సింహపురిలో వినాయక చవితి కోలాహలం

వినాయక చవితిని ఘనంగా జరుపుకొనేందుకు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. పూజా సామగ్రి, వినాయక ప్రతిమలు, పండ్లు, పూలను కొనుగోలు చేసే వారితో నగరంలోని నవాబుపేట, మైపాడు గేట్ సెంటర్, మద్రాస్ బస్టాండ్, ఏసీ కూరగాయల మార్కెట్, చిన్నబజార్ తదితర ప్రాంతాల్లో కోలాహలం నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించనున్న గణనాథుడి విగ్రహాల కోసం మండపాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. – నెల్లూరు(బృందావనం)

నగదు పంపకాల్లో విభేదాలతోనే హత్య


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

నెల్లూరు(క్రైమ్): సెటిల్‌మెంట్ తాలూకు నగదు పంపకాల్లో నెలకొన్న విభేదాలతోనే పాల్ హత్య జరిగిందని పోలీసులు తెలిపారు. హత్య కేసులో నిందితులను బాలాజీనగర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివరాలను నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బోగోలు మండలం చెన్నారెడ్డిపాళేనికి చెందిన పాల్ (36) నగరంలోని ముత్యాలపాళెంలో కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. చిల్డ్రన్స్ పార్కు ప్రాంతానికి చెందిన ప్రభుసాయి, ఇరుకళల పరమేశ్వరి దేవస్థాన సమీపంలోని రాజీవ్‌గృహకల్పకు చెందిన జయప్రకాష్ అలియాస్ జయ ఈయనకు స్నేహితులు. వీరు సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తూ వచ్చిన నగదును సమానంగా పంచుకునేవారు. ఓ సెటిల్‌మెంట్ తాలూకు నగదు పంపకాల్లో పాల్, జయ నడుమ విభేదాలు చోటుచేసుకున్నాయి. ఈ తరుణంలో జయతో పాల్ ఇటీవల గొడవపడి ఎలాగైనా చంపేస్తానని బెదిరించారు. పాల్‌ను అడ్డు తొలిగిస్తే తన ప్రాణానికి ముప్పు ఉండదని జయ తన స్నేహితుడు ప్రభుసాయికి తెలియజేశారు. ప్రభుసాయి భరోసా మేరకు జయ తన అనుచరులైన కనుపర్తిపాడుకు చెందిన రవికిరణ్ అలియాస్ ఏలియా, ముత్తుకూరు గేట్ సెంటర్‌కు చెందిన సురేష్, రామలింగాపురానికి చెందిన వెంకటదుర్గాప్రసాద్ అలియాస్ దుర్గాతో కలిసి పాల్ హత్యకు పథక రచన చేశారు. ఇందులో భాగంగా ముత్యాలపాళెంలోని పాల్ ఇంటి సమీపంలో నిందితులు ఈ నెల రెండో తేది అర్ధరాత్రి దాటాక కాపు కాచారు. బైక్‌పై ఇంటికొస్తుండగా, అటాకాయించి కత్తులు, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసి హతమార్చారు. దీనిపై బాలాజీనగర్ పోలీసులకు మృతుడి భార్య కవిత ఫిర్యాదు చేశారు. కేసును నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందితులు జయ, ఏలియా, సురేష్, దుర్గాను అరెస్ట్ చేశారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు కృషి చేసిన ఇన్‌స్పెక్టర్, ఎస్సై విజయశ్రీనివాస్, ఏఎస్సై శ్రీనివాసరాజు, హెచ్‌సీలు జయరామయ్య, సుధాకర్‌రావు, రమేష్, వెంకట్రావు, కానిస్టేబుళ్లు శ్రీహరి, తిరుపతిని ఎస్పీ అభినందించారని డీఎస్పీ తెలిపారు.

మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కృష్ణకాంత్

- ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(క్రైమ్): పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలని ఎస్పీ కృష్ణకాంత్ కోరారు. నగరంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థాన సమీపంలో గల గణేశ్ నిమజ్జన ఘాట్, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చేపడుతున్న చర్యలు, పుత్తా ఎస్టేట్స్ వద్ద ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు తదితరులను శుక్రవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. పండగ ప్రారంభం నాటి నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ఏఎస్పీ సౌజన్య, నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, చిన్నబజార్, సౌత్, నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- పెన్నా వారధి సమీపంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు మద్ది శ్రీనివాసరావు, చిట్టెం కోటేశ్వరరావు, అన్వర్‌బాషా, రామకృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.100
సన్నవి	: రూ.60
పండ్లు	: రూ.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: 107
లేయర్ (లైవ్)	: 105
బ్రాయిలర్ చికెన్	: 200
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 220
లేయర్ చికెన్	: 178

యథేచ్ఛగా భూ ఆక్రమణ


నందవరంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

మర్రిపాడు: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పార్టీల నేతలు మండలంలోని పలు గ్రామాల్లో భూ ఆక్రమణలకు యథేచ్ఛగా పాల్పడుతున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే దాన్ని చదును చేయడం, ఆక్రమించడం, అనంతరం విక్రయించడం లాంటి కార్యక్రమాలకు తెరలేపుతున్నారు. డీసీపల్లి హైవేను ఆనుకొని ఉన్న పలు స్థలాల వెనుక తమ పట్టా భూమి ఉందంటూ దాన్ని సైతం ఆక్రమించి విక్రయించే పర్వానికి శ్రీకారం చుట్టారు. నందవరం గ్రామంలోని సర్వే నంబర్ 131 – 2, 416 / 1, 417 / 1లో ఉన్న ప్రభుత్వ భూములను సైతం ఇటీవల చదును చూసి ఆక్రమించేందుకు యత్నించారు. మరికొన్ని చోట్ల యంత్రాలను తీసుకొచ్చి రాత్రికి రాత్రే చదు ను చేస్తున్నారు. ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పరిశీలించి చర్యలు చేపడతాం

మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పరిశీలించి చర్యలు చేపడతాం. దీనిపై దృష్టి సారించాల్సిందిగా ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులను ఆదేశిస్తాం. భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు.

– స్వప్న, తహసీల్దార్, మర్రిపాడు

కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు

నెల్లూరు(దర్గామిట్ట): విజయవాడ వరద బాధితులకు ఆహారం, తాగునీటిని అందించాలనుకునే వారు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0861 2331261, 79955 76699 కాల్ సెంటర్ ద్వారా సమాచారం పొందాలని అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్థిక సాయం చేయాలనుకునే వారు సీఎమ్మార్‌ఎఫ్ పేరిట డీడీ తీసి, కలెక్టర్‌కు అందజేయాలని, వీటిని సీఎం కార్యాలయానికి పంపుతామని చెప్పారు.

మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు
వినాయక చవితి శుభాకాంక్షలు
వినాయక చవితి సందర్భంగా స్పెషల్ ఆఫర్ రేట్స్
KING
Sri Ganesh
Products From King Of Areators
* Importer * Exporter * Manufacturer
Email : ganesh.aquatech@gmail.com
Unbelievable Quality... Unbeatable Price



* అన్ని కంపెనీల విడి భాగములు తక్కువ ధరలకు లభించును.
Nellore : 9440044875, Amalapuram : 9505551660
Bhimavaram : 9703227878, Kakinada : 9703127878

కెనరా బ్యాంక్ Canara Bank

నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ (13460), డి.నెం.15/276, బృందావనం, నెల్లూరు-524001

హైపోథికేషన్ అగ్రిమెంట్ ప్రకారం బ్యాంకుకి సెక్యూరిటీగా హైపోథికేట్ చేసిన మెషినరీస్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్, నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: M/s బెస్ట్ వెస్ట్ ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్, పార్ట్‌నర్లు: 1) సయ్యద్ ఖయ్యుద్దీన్, 2) సయ్యద్ జహీరుద్దీన్ గార్లు చెల్లించవలసిన బకాయి రూ.89,12,775.56 (అక్షరాల ఎనభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఏడు వందల డబ్బై ఐదు రూపాయలు మరియు యాభై ఆరు పైసలు) + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ మేనేజర్‌చే స్వాధీనం చేసుకున్న, బ్యాంకుకి హైపోథికేటెడ్/చార్జ్ చేసిన దిగువ వివరించిన మెషినరీను హైపోథికేషన్ అగ్రిమెంట్ 11(C) ప్రకారం తేది 25.09.2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 25.09.2024, ఉ॥ గం.10.30 ని.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0013460 కి తేది 23.09.2024 సా॥ 4.30 లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి చరాస్తి వివరములు:

No.	MACHINERY ITEM	Qty.
1	Decorticators Elevators etc	1
2	Fire Fighting System	1
3	Machine for sorting used in milling industry – Grain, Model: mark – Trendz - Acorn-2F-44G-1CT-MX-G-1MS (double side view – trichromatic color camera technology)	1
4	22 ft length "S" type conveyor with motor	1
5	Stitching belt conveyor use to move bag after fill wheat length conveyor - 8 ft width of conveyor - 350 mm	1
6	Stitching machine with stand fit near stitching belt conveyor Height adjustable operate by foot switch small revo make handy stitching machine fit.	1
7	Color sorter	1
8	S type conveyor	1
9	Compressor	1
10	Panel Board	1
11	Bag sealing machine	1
12	Anti insect blinds	1
13	Bag trolley	1
14	Z type bucket elevator model : TRZ4L	1
15	Flow wrap pouch packing machine to pack chikki, Type of Sealing centre sealing SS304 converging model Powder cutting model	1
16	Elgi make screw compressor model : EN-5, KW (7.5 HP) having capacity 24 cfm and working pressure 7.0kg/cm, Air receiver of suitable for above compressor, Refrigerated air dryer model suitable for above compressor Set of filter suitable for above compressor PF, CF	5
17	Chikki mixing machine Chikki sheeting and cutting machine	2
18	32X38 back blower 1 Nos, Decorator box with full assembly without motor, motor section and air belt motor capacity (10 HP 1nos), 30X48 bag size GN decorator box with fully assembly without motor, motor section and air belt motor capacity (20 HP 1nos), One 8 feet water spray conveyor with full assembly without motor, motor section and air belt motor capacity (3 HP 1nos).	3
19	One GN stoner with full assembly without motor, motor section and air belt motor capacity (20 HP 1nos), One De stoner dust blower with full assembly without motor, motor section and air belt motor capacity (2 HP 1nos). One 4X8 flirtation fream with full assembly without motor, motor section and air belt motor capacity (3 HP 1nos). Elevator 75 feet with full assembly without motor, motor section and air belt motor capacity (2 HP 3nos) (Elevators total 3 nos 25X3 =75), Elevator 75 feet with full assembly without motor, motor section and air belt motor capacity (2 HP 3nos) (Elevators total 3 nos 25X3 =75), 1Nos 25 feet Water proof elevator with full assembly without motor, motor section and air belt motor capacity (3 HP 1nos), 10 bucket size.	3
20	Chikki sheeting and cutting machine Capacity : 50kg/hr Power reqd: 1.5 H.P	1
21	Plax RP -200 Electronic plat form Weighting scale receipt Printer capacity 200kg X 20 g	1
22	Panels-1	3
23	1.5/2KW/HP 1440 speed ND 90L frame foot mount, 1.5/2KW/HP 960 speed ND 100L frame foot mount, 2.2/3KW/HP 960 speed ND 112L frame foot mount, 7.5/10KW/HP 960 speed ND 160L frame foot mount, 15/20KW/HP 960 speed ND 180L frame foot mount.	15
24	Motors	1
25	Weighting scale	1
26	Panel boards	1

రిజర్వు ధర: రూ. 28,51,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,85,100/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905284. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 03.09.2024, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పీఎంశ్రీ స్కూళ్లపై సమీక్ష


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నెల్లూరు (టౌన్): పీఎంశ్రీకి ఎంపికైన జిల్లాలోని 42 పాఠశాలలకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని సరస్వతీనగర్‌లోని ఐఎంఏ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీ ఓఎస్సెస్ డైరెక్టర్ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆయా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, క్రీడా మైదానాల ఏర్పాటు, కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణం, స్కూల్ కాంపొజిట్ గ్రాంట్స్, పర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై చర్చించారు. ఈ సందర్భంగా డీఈఓ రామారావు మాట్లాడారు. త్వరలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్‌కు జిల్లాలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యేలా వ్యాయామ ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని కోరారు. సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై వేధింపులు తగవు


మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని ఆశ వర్కర్లపై రాజకీయ వేధింపులు తగవని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణ పేర్కొన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. కలిగిరి మండలం రావులకొల్లులో ఆశ వర్కర్‌గా 18 ఏళ్లుగా పనిచేస్తున్న విజయమ్మను రాజకీయ కక్షతో ఉద్యోగం నుంచి తొలగించడం దారుణమని చెప్పారు. తన అనుకూలమైన వారికి ఉద్యోగమిప్పించాలనే ఉద్దేశంతో సర్పంచ్ వెంగపనాయుడు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. విజయమ్మను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను చేపడతామని స్పష్టం చేశారు. విజయలక్ష్మి, పెంచలనరసయ్య, మధుసూదన, మేరీ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2285]

REAL ESTATE
నారాయణ హాస్పిటల్ దగ్గర 2BHK, పార్థసారథి ప్లాట్-17,జనచైతన్య ప్లాట్-10A, గుండ్లపాళెంలో రోడ్ బిట్, సత్యంజీ A-బ్లాక్‌లో-50, మోడరన్ లేఅవుట్‌లో ప్లాట్-20A. సంప్ర: 9866410052. [N-1249394]

FLAT FOR SALE
నెల్లూరు - ముత్తుకూరు రోడ్డు, పార్థసారథి నగర్ లో తూర్పు ఫేసింగ్, ఫుల్ ఉడ్‌వర్క్ గల 2 BHK Flat (1100 Sft) అన్ని వసతులతో అమ్మబడును. సెల్ : 91002 95397. [NA-23703]

నెల్లూరు ముత్తుకూరురోడ్ P.S.R కళ్యాణ మండపం వెనుక S.S.R ట్రిప్లెక్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న 2 & 3 BHK డీలక్స్‌ఫ్లాట్స్ అమ్మబడును.Ph:93922 34591. [NA-2693]

నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహ ప్రవేశములకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23719]

HOUSE FOR SALE
నెల్లూరు to జొన్నవాడ రోడ్డులో ఇరుకళల పరమేశ్వరిగుడి దగ్గరలో 20అం॥ల స్థలంలో 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 83093 04379. [NA-23722]

నెల్లూరు వెముడుగుంట దగ్గర 300 అంకణముల తూర్పు వాకిలి, అత్యాధునిక ఫర్నిచర్‌తో కూడిన ఇల్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 89789 89460. [NA-11197]

LAND FOR SALE
ధనలక్ష్మీపురం, కాకుపల్లిసెంటర్ నుండి 2కి.మీ. దూరంలో 25, 50 సెంట్లు భూమి అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 70362 31356. [NA-23721]

PLOT FOR SALE
Srihari Nagar, West Facing. 36 ankanams Plot For Sale, 300 ankanam 12000 Sq. feet. Ware House, Wood Complex, Nellore for sale. 98482 67839. [NA-7]

నెల్లూరు సిటీ, మాగుంట లే అవుట్‌లోని Enel Hospital దగ్గర ప్లాటు నెం.142 విస్తీర్ణం 33 1/3 అంకణములు స్థలం అమ్మబడును. సంప్రదించండి: 89787 10977, 97040 11919. [NA-944]

పొదలకూరురోడ్డు తెలుగు గంగ ఆఫీస్ ఎదురు DTCP అప్రూవ్ 60 అడుగుల రోడ్డు, తూర్పుఫేస్ ఇళ్ళ మధ్య 42అం॥ లేదా విడిగా 14అం॥ ప్లాట్ అంకణం రేటు:1,89,000/-.NCP :81868 80088. [NA-23720]

నెల్లూరు, ధనలక్ష్మీపురం, వెంకటాచలం, మనుబోలు హైవే, గూడూరు, ఆత్మకూరు, బుచ్చి బాంబే హైవే ఆనుకొని తక్కువ ధరకే నుడా ప్లాట్స్. బ్యాంక్ లోన్. Spot Reg. 9121459131, 9705764614. [NA-23702]

నవాబుపేట మైపాడు గేట్ సెంటర్‌లో కాలేజ్ / స్కూల్స్‌లకు, అపార్టుమెంట్స్‌లకు, ఇన్వెస్ట్‌మెంట్‌కు అనువైన 100 అం॥లు గల 2 బిట్లు అమ్మబడును. సంప్రదించండి: 99599 66193. [NA-23723]

TO-LET
నెల్లూరు సుబేదారుపేట, మెయిన్‌రోడ్, మధుర స్వీట్స్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ ఫ్లోర్ మొత్తం 2350Sft బ్యాంకులకు, షోరూంలకు మరియు ఆఫీసులకు, పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు ఇవ్వబడును.(No Mediators Allowed) సంప్రదించండి: Land Lord - 8500094888. [N-1253756]

SERVICES
బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5426]

GOLD FINANCE
బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్: 98851 82772, 62813 46878. [N-1253584]

WANTED
Wanted Male and Female work for MNC company Qul 10th to degree sal 15k to 25k Cont: 9030612463 (Work from Home available) [G-9027]

Wanted Tally Accountant (Male). 2 to 4 years exp with computer knowledge. Sri Durga Foods. NLR. Con & Whats app Resume: 83093 22856, 70137 87779. [NA-5427]

Wanted Wardens and Tutors. Attractive Salary + Free Accomidation. Further Details Contact : 89858 50824, 96524 24543. [NA-11101]

Experienced Marketing Executives for Car Loans, Salary + Incentives, Nellore Location, Contact Cell : 9030 100 111. [T-2281]

ఆఫీసులో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99481 59688. [NA-5425]

Maxlife ఇన్సూరెన్స్ నందు పని చేయుటకు ఉత్సాహవంతమైన యువతి, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. సంప్రదించండి:9492008227, 9703481287. [N-1253707]

Photoshop డిజైనర్స్, Canva డిజైనర్స్ (M/F) కావలెను. Qlf : Degree, Location : రామలింగాపురం, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 91602 00300. [NA-2893]

లోటస్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవము గల ANM, GNM, B.Sc నర్సింగ్ మరియు ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ & వార్డు బాయ్స్ కావలెను. సంప్ర: 91212 82909. [NA-667]

ఆంధ్ర కుట్టు మిషన్స్ కంపెనీ Trunk Road, Nellore. Wanted Male, Females. Salary : 8000 to 10000. Age: 28Y Below. ఆంధ్ర కుట్టు మిషన్స్.Opp.R.S. Brothers, NLR. 99494 03526. [N-1237181]

మా పాఠశాలలో 8, 9, 10 తరగతులకు బయాలజీ, తెలుగు సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 88858 05673. [NA-6581]

Wanted Sales Girl : వేదాయపాలెం JOCKEY షోరూమ్ నందు అనుభవం కలిగిన సేల్‌గర్ల్స్ కావలెను.జీతం:12,000/-. వివరములకు సంప్రదించండి: 98857 57571. [NA-23717]

గుడూరు ప్రక్కన కోట దగ్గరలో కొక్కుపాడు గ్రామ శివాలయం పూజారి గారికి వంట చేయుటకు మగ బ్రాహ్మణ వంట మనిషి కావలెను. జీ॥ 7వేలు+భోజనం, వసతి. ✆ 82970 73429. [O-190029]

కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం .జీతం 20K.ఫోన్. 8977639662, 8977639663 [H-796273]

నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు మంచి అనుభవము ఉన్న డ్రైవర్ వెంటనే కావలెను. సంప్ర: 7661000100, 7661000200 [HA-593]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.